

జర్నలిస్టులపై కేసుల విషయమై సుప్రీంకోర్టు తీర్పు పేరిట జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తూ వివరణ 2

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్గొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 23 ఆగస్టు 2026 పేజీలు:15






# సిబ్బంది లేరు.. సొంత భవనం లేదు..

## ఇదీ రావులపల్లి పీహెచ్‌సీ దుస్థితి!

- డాక్టర్ ఒక్కరే.. ఖాళీ పోస్టులు ఎన్నో...
- సొంత భవనం లేక వెంపటి పల్లె దావఖానలోనే సేవలు
- రోగుల గోడు పట్టించుకునేదెవరు?

**తుంగతుర్తి, ఆగస్టు 22,(ప్రజా జ్యోతి):**
ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది కొరత తీవ్ర సమస్యగా మారుతోంది. తుంగతుర్తి మండల పరిధిలోని రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది కొరతతో కొట్టుమిట్టాడుతుండటంతో వైద్యం కోసం వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**సొంత భవనం లేక.. వెంపటి పల్లె దావఖానలో సేవలు**

రావులపల్లి పీహెచ్‌సీకి సరైన భవనం లేకపోవడంతో ప్రస్తుతం వెంపటి గ్రామంలోని పల్లె దావఖానలో వైద్య సేవలు కొనసాగుతున్నాయి. దీంతో పరిమిత వసతుల మధ్యనే వైద్య సేవలు అందించాల్సిన పరిస్థితి నెలకొంది.

**పోస్టులు ఖాళీ.. సేవలకు ఆటంకం**

పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం ఒక్క రెగ్యులర్ వైద్యుడు మాత్రమే విధులు నిర్వహిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. మిగతా 2 లో

---

# ప్రజా భద్రతే లక్ష్యం..

## - తుంగతుర్తిలో కమ్యూనిటీ పోలీసింగ్

- తుంగతుర్తి లో పోలీసుల విస్తృత తనిఖీలు
- 74 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు సీజ్




**తుంగతుర్తి, ఆగస్టు 22, (ప్రజా జ్యోతి)**
ప్రజల్లో పోలీస్ శాఖపై మరింత భరోసా కల్పించడంతో పాటు శాంతిభద్రతలను పరిరక్షించడమే లక్ష్యంగా తుంగతుర్తి పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా తుంగతుర్తి పట్టణంలోని పలు వార్డుల్లో పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.తనిఖీల్లో నిబంధనలు పాటించని 74 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలను పోలీసులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా నాగారం సీఐ నాగేశ్వరావు మాట్లాడుతూ... ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడమే కమ్యూనిటీ పోలీసింగ్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. మిగతా 2 లో

# జర్నలిస్టులపై కేసుల విషయమై సుప్రీంకోర్టు తీర్పు పేరిట జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తూ వివరణ

మొదటిపేజీ తరువాయి



**దేవరకొండ, ఆగస్టు 22, (ప్రజా జ్యోతి) :**

గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా వేదికల్లో వాట్సాప్, ఫేస్‌బుక్ గ్రూపులలో దేశవ్యాప్తంగా ఉన్న జర్నలిస్ట్ లకు సుప్రీం కోర్ట్ గుడ్ న్యూస్ అనే శీర్షికతో ఒక సమాచారం విస్తృతంగా ప్రచారంలో ఉంది. జర్నలిస్టులపై నమోదయ్యే కేసులను 7 రోజుల్లోగా జర్నలిస్టు సంఘాలే తేల్చాలని, పోలీసులకు ఇందులో జోక్యం చేసుకునే హక్కు లేదంటూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని ఆ మెసేజ్ సారాంశం.ఈ ప్రచారం ముమ్మాటికీ అవాస్తవం మరియు కల్పితం అని మేము స్పష్టం చేస్తున్నాము. భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇటువంటి ఎటువంటి తీర్పును లేదా ఆదేశాలను జారీ చేయలేదు.వాస్తవాలు దేశంలో చట్టం ప్రకారం ఎవరిపైనైనా క్రిమినల్ కేసులు నమోదైతే, వాటిని విచారించే పూర్తి అధికారం కేవలం పోలీసులకు, న్యాయస్థానాలకు మాత్రమే ఉంటుంది. ఏవైనా తప్పుడు కేసులు ఉంటే వాటిని కొట్టివేసే అధికారం హైకోర్టులకు, సుప్రీంకోర్టుకు మాత్రమే ఉంది.ఏ చట్టబద్ధమైన అధికారాలు లేని జర్నలిస్టు సంఘాలకు కేసుల పూర్వాపరాలను పరిశీలించి 7 రోజుల్లో నిర్ణయం తీసుకునే హక్కును సుప్రీంకోర్టు కల్పించలేదు.అయితే, గతంలో వివిధ కేసుల విచారణల సందర్భంలో జర్నలిస్టుల భావప్రకటన స్వేచ్ఛను గౌరవించాలని, కేవలం ప్రభుత్వాన్ని లేదా అవినీతిని విమర్శించినంత మాత్రాన వారిపై కక్షసాధింపు చర్యలకు దిగకూడదని సుప్రీంకోర్టు పలుమార్లు మౌఖికంగా వ్యాఖ్యానించిన మాట వాస్తవం. కానీ, దానిని తప్పుగా వాడుకుంటూ ఈ తప్పుడు మెసేజ్ సృష్టించబడింది.కావున, మీడియా మిత్రులు, యూట్యూబ్ ఛానెల్ నిర్వాహకులు మరియు సాధారణ ప్రజలు ఇలాంటి నిరూపించబడని వదంతులను సోషల్ మీడియాలో షేర్ చేయవద్దని, నమ్మవద్దని కోరుతున్నాము. చట్టపరమైన విషయాలపై సరైన సమాచారాన్ని మాత్రమే నమ్మవలసిందిగా విజ్ఞప్తి.

# ప్రజా భద్రతే లక్ష్యం..

## తుంగతుర్తిలో కమ్యూనిటీ పోలీసింగ్

మొదటిపేజీ తరువాయి



ప్రతి నెలా ఒక ప్రాంతంలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజలకు పోలీసులపై నమ్మకం, భరోసా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలని, వాటికి అలవాటు పడటం వల్ల విలువైన సమయాన్ని కోల్పోవడంతో పాటు భవిష్యత్తు నాశనమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలనపై ప్రతి వారం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.అలాగే సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మొబైల్ ఫోన్లకు వచ్చే ఓటీపీలు, వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింక్‌ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించారు.శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులతో పాటు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో ఎస్సైలు క్రాంతి కుమార్, వీరన్న, నాగరాజు, వెంకట్ రెడ్డి, మధు, తో పాటు నలుగురు ఏఎస్ఐలు, పది మంది హెడ్ కానిస్టేబుళ్లు, 40 మంది కానిస్టేబుళ్లు, 13 మంది స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

# సిబ్బంది లేరు.. సొంత భవనం లేదు.. ఇదీ రావులపల్లి పీహెచ్‌సీ దుస్థితి!

మొదటిపేజీ తరువాయి

దీంతో రోగుల సంఖ్యకు అనుగుణంగా వైద్య సేవలు అందడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.అదేవిధంగా ల్యాబ్ టెక్నీషియన్, యూడీసీ, జూనియర్ అసిస్టెంట్, సూపర్‌వైజర్, ఏఎన్ఎం వంటి కీలక సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయని సమాచారం. వెంపటి పల్లె దావఖానలో ఎంఎల్‌హెచ్‌పీ పోస్టు కూడా ఖాళీగా ఉండటంతో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

### రెండు సబ్ సెంటర్లలోనూ ఎంఎల్‌హెచ్‌పీలు కరువు

మండల పరిధిలో మొత్తం ఏడు పల్లె సబ్ సెంటర్లు ఉండగా, వాటిలో ఐదు సబ్ సెంటర్లలో ఎంఎల్‌హెచ్‌పీలు పనిచేస్తున్నారు. మరో రెండు సబ్ సెంటర్లలో ఎంఎల్‌హెచ్‌పీలు లేకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు వైద్యం కోసం ఇతర ప్రాంతాలను ఆశ్రయించాల్సి వస్తోంది.

### ప్రభుత్వం దృష్టి సారించాలి

గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్య సేవలకు పీహెచ్‌సీలు, సబ్ సెంటర్లే ప్రధాన ఆధారమని, అలాంటి చోట్లే సిబ్బంది కొరత ఉంటే ప్రజలకు వైద్యం ఎలా అందుతుందని రోగులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే సామేల్, వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు రావులపల్లి పీహెచ్‌సీ పరిస్థితిపై ప్రత్యేక దృష్టి సారించి ఖాళీ పోస్టులను భర్తీ చేయడంతో పాటు అవసరమైన వైద్య సిబ్బందిని నియమించి, పీహెచ్‌సీకి శాశ్వత భవనం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# హేజోల కంపెనీలో రియాక్టర్ పేలి... కార్మికులకు తీవ్ర గాయాలు

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని ధోతిగూడెంఅంతమ్మగూడెం ప్రాంతంలో ఉన్న హేజోల కంపెనీలో శుక్రవారం రాత్రి సమయంలో రియాక్టర్ పేలడంతో తీవ్ర ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో సుమారు పది మంది కార్మికులు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. పేలుడు ధాటికి కంపెనీ పరిసరాల్లో







ఒక్కసారిగా భయాందోళన వాతావరణం నెలకొంది. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రులకు తరలించినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు, అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలిస్తున్నారు. పేలుడుకు గల కారణాలు, గాయపడిన వారి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ప్రమాదంపై అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది. పారిశ్రామిక ప్రాంతాల్లో భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అనే అంశంపై కూడా అధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

# నీటి సంరక్షణే రైతుకు రక్షణ

**గరిడేపల్లి,ఆగస్టు 22(ప్రజా జ్యోతి)**

నీటి లభ్యత తగ్గుతున్న నేపథ్యంలో అందుబాటులో ఉన్న ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని గ్రామ సర్పంచ్ కందుల మంగ మ్మ కోటిరెడ్డి అన్నారు.మండలంలోని కొండాయిగూడెం గ్రామంలో రైతు కేతిరెడ్డి కనకమ్మ,వీరారెడ్డి పొలంలో నూతన పామ్‌పాండ్ నిర్మాణ పనులను శని వారం ఎంపీడీవో సరోజ కొబ్బరికాయ కొట్టి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ “నీటి సంరక్షణే రైతుకు రక్షణ”అని అన్నారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉండటం, ప్రాజెక్టుల్లో నీటి లభ్యత తగ్గుతున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాల కోసం నీటిని నిల్వ చేసుకోవ డం ఎంతో కీలకమన్నారు.వర్షం కురిసిన ప్పుడు వృథాగా వెళ్లే నీటిని పామ్‌పాండ్ల ద్వారా ఒడిసిపట్టి నిల్వ చేసుకుంటే, ఎండాకాలంలోనూ పంటలకు నీటిని అందించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రతి రైతు నీటి పొదుపుపై దృష్టి సారించి పామ్‌పాండ్ల నిర్మాణాన్ని ప్రోత్సహించుకోవాలని సర్పంచ్ సూచించారు.నీటి లభ్యతను పెంచుకో వడంతో పాటు భూగర్భ జలాల పరిరక్షణకు కూడా పామ్‌పాండ్లు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.రైతుల సాగు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ సురేష్,టీఎ శిరీష,పంచాయతీ కార్యదర్శి నరేష్,ఫీల్డ్ అసిస్టెంట్ వీరారెడ్డి వార్డు సభ్యుడు శోభన్‌బాబు,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సేవా కార్యక్రమాలతో చిరంజీవి జన్మదిన వేడుకలు

**గరిడేపల్లి,ఆగస్టు 22(ప్రజా జ్యోతి):** మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని అబ్బిరెడ్డి గూడెం గ్రామంలో మెగా అభిమా నుల ఆధ్వర్యంలో సేవా కార్యక్ర మం నిర్వహించారు.గోలి హుస్సే న్ అధ్యక్షతన జరిగిన కార్యక్ర మంలో విద్యార్థులకు నోటు పుస్త కాలు,పెన్నులు,పలకలు,ఇతర విద్యా సామగ్రిని పంపిణీ చేశారు ఈ సందర్భంగా మెగా ఫ్యాన్స్, చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు కొండ సైదులు గౌడ్ మాట్లాడుతూ చిరంజీవి సినీ రంగంలో తనదైన ముద్ర వేసుకు ని కోట్లాది మంది అభిమా నుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచార ని అన్నారు.సినిమాల్లోనే కాకుం డా సేవా కార్యక్రమాల ద్వారా కూడా చిరంజీవి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని పేర్కొ న్నారు.ఆయన జన్మదినా న్ని పురస్కరించుకుని పేదలు,విద్యా ర్థులకు అండగా నిలవడం ద్వారా అభిమానాన్ని సేవా రూపంలో చాటుకుంటున్నామని తెలిపారు.విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.చిరం జీవి ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలను కొనసాగి స్తామని కొండ సైదులు గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో అభి మాన సంఘం గౌరవ అధ్యక్షుడు తోడేటి వెంకటేశ్వర్లు,గ్రామ సర్పంచ్ యడవెల్లి కమల మ్మ ఉపేందర్ రెడ్డి,గ్రామ పెద్దలు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యా యులు,విద్యార్థులు పాల్గొన్నా రు.




# మాక్ అసెంబ్లీతో ప్రజాస్వామ్యంపై అవగాహన

**గరిడేపల్లి,ఆగస్టు 22(ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయినిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు.విద్యార్థు లకు ప్రజాస్వామ్య వ్యవస్థ,శాసనసభ విధులు, ప్రజా ప్రతినిధుల బాధ్యతలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్య క్రమాన్ని నిర్వహించారు.విద్యార్థులు ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్పీకర్ తదితర పాత్రలను పోషిస్తూ అసెంబ్లీ సమావేశాన్ని నిర్వహించారు. ప్రజా సమస్యలను ప్రస్తావించడం,వాటిపై చర్చిం చడం,ప్రశ్నలు అడగడం,సమాధా నాలు ఇవ్వడం వంటి అంశాలను విద్యా ర్థులు ఆసక్తికరంగా ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గుండు రామాంజి గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మాక్ అసెంబ్లీ వంటి కార్యక్రమాలతో విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థ, శాసనసభ విధులు, ప్రజా ప్రతినిధుల బాధ్యతలపై అవగాహన పెరుగుతుంద న్నారు.విద్యార్థుల్లో నాయకత్వ లక్షణా లు,మాట్లాడే నైపుణ్యం,సమయస్ఫూర్తి పెంపొం దడంతో పాటు భవిష్యత్‌లో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగేం దుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జానకి రెడ్డి,బుర్ర వెంకటేశ్వర్లు,నరసింహారావు, పీఈటీ ప్రదీప్,కల్పన,శాంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# చెరువులు నింపకుండా ప్రభుత్వం జాప్యం చేస్తోంది

- మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డిలపై మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శలు

**నకిరేకల్, ఆగస్టు 22: ప్రజా జ్యోతి**

నకిరేకల్ పట్టణంలోని పెద్ద చెరువును టీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరిశీలించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వం చెరువులను నింపడంలో నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. నాగార్జునసాగర్‌లోకి నీరు వస్తున్నప్పటికీ రైతులకు, చెరువులకు నీటిని అందించడంలో ప్రభుత్వం జాప్యం చేస్తోందని అన్నారు. గతంలో కేసీఆర్ హయాంలో సాగర్ ఎడమ కాలువల ద్వారా రైతులకు నీరు అందించామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని చెరువులను ఎండబెట్టి మట్టి తరలింపునకు అవకాశం కల్పిస్తున్నారని ఆరోపించారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సాగునీటి సమస్యలపై దృష్టి సారించడం లేదని విమర్శించారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఇంటి సమీపంలోని పెద్ద చెరువు ఎండిపోతున్నా పట్టించుకోవడం లేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటిని అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించిన లింగయ్య, బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు కోసం గతంలో తాము చేసిన పోరాటాన్ని ప్రస్తావించారు. రైతులకు సాగునీరు అందించి చెరువులను నింపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.





# ఘనంగా నల్లపోచమ్మ విగ్రహ ప్రతిష్ఠపన

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి)**

మండలంలోని ఇంద్రియాలలో శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠ అనంతరం మహిళలు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారికి జలాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి కృష్ణ, ఉపసర్పంచ్ రేవెళ్లి అశోక్, పెద్దగొల్ల ఎర్ర వెంకటేష్, ఎర్ర శంకరయ్య, బండి సత్యనారాయణ, బండి జగతి, బండి మల్లేష్, బండి ఆనంద్, బండి గోవర్ధన్, బండి గణేష్, బండి రవి, బండి బుచ్చిబాబు, బండి శివ మహిళలు పాల్గొన్నారు.



# 2009 ఉద్యమ నేల నుంచి దేశవ్యాప్త ఆర్టీఐ సేవా సమరం దాకా కేతావత్ బాబురాం నాయక్ సమగ్ర ప్రజా ప్రస్థానం!



**దేవరకొండ, ఆగస్టు 22,( ప్రజా జ్యోతి ) :**

2009 ఉద్యమ నేల నుంచి దేశవ్యాప్త ఆర్టీఐ సేవా సమరం దాకా కేతావత్ బాబురాం నాయక్ సమగ్ర ప్రజా ప్రస్థానంకేంద్ర నీతి ఆయోగ్ ఎన్జీవో దర్పణ్ గుర్తింపుతో దేశవ్యాప్తంగా ఆర్టీఐఎస్ఎస్ రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ నిస్వార్థ ప్రజా సేవవ్యవస్థల్లో జవాబుదారీతనం, అవినీతి నిర్మూలన, సమానత్వమే ఏకైక లక్ష్యంపేదలకు విద్యా హక్కు చట్టం సెక్షన్ 12 1 సి, కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యం, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు కార్యకర్తలు, లీగల్ నిపుణుల భాగస్వామ్యంతో ప్రజా ఉద్యమం అన్యాయాన్ని ప్రశ్నించే రాజ్యాంగ స్వరం, ప్రజా హక్కుల పరిరక్షకుడు కేతావత్ బాబురాం నాయక్. ఎం.టెక్ వంటి ఉన్నత సాంకేతిక విద్యను పూర్తి చేసి, వ్యక్తిగత ఎదుగుదలను కాదనుకుని తన విజ్ఞానాన్ని ప్రజా హితానికి, సామాజిక న్యాయానికి, పరిపాలనా పారదర్శకతకు అంకితం చేశారు. 2009 మలిదశ తెలంగాణ ఉద్యమ నేల నుంచి విద్యార్థి నాయకుడిగా లాఠీ దెబ్బలకు, ముందస్తు అరెస్టులకు వెరవకుండా తన ప్రజా ప్రస్థానాన్ని ప్రారంభించారు. నల్గొండ జిల్లా విద్యార్థుల రాజకీయ పార్టీ వీఆర్పీ అధ్యక్షుడిగా, విద్యార్థి జేఏసీ నాయకుడిగా ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు స్కాలర్‌షిప్‌లు, హాస్టల్ వసతుల కల్పన కోసం రాజీలేని ఉద్యమాలను నడిపించారు. ఆ ఉద్యమ స్ఫూర్తితోనే, సమాచార హక్కు చట్టం ద్వారా దేశంలోని ప్రతి పౌరుడికి అండగా నిలవాలనే సంకల్పంతో ఆర్టీఐఎస్ఎస్ రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ - రిజిస్టర్డ్ నెం: 53/2026 ని స్థాపించి, అన్యాయాన్ని ఎదిరించే స్తోమత లేని నిరుపేదలకు అండగా నిలుస్తూ, అవినీతిపై ప్రశ్నించే చైతన్యాన్ని అందిస్తూ, అధికారుల నిర్లక్ష్యంపై చట్టబద్ధమైన న్యాయపోరాటం ద్వారా బాధితులకు సంపూర్ణ న్యాయం జరిగేలా చూస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ నీతి ఆయోగ్ ఎన్జీవో దర్పణ్ గుర్తింపు పొందిన ఈ సంస్థ ద్వారా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో పర్యటిస్తూ ప్రభుత్వ వ్యవస్థల్లో పారదర్శకత, జవాబుదారీతనం కోసం రాజీలేని పోరాటం చేస్తున్నారు. ప్రాంతాలు, కులమతాల భేదం లేకుండా అందరికీ సమాన హక్కులు, సమాన అభివృద్ధి దక్కాలన్నదే సంస్థ మూల సిద్ధాంతం. ఆర్టీఐఎస్ఎస్ ఎటువంటి వ్యాపార లేదా వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాలు ఆశించకుండా, బాధితులకు అవసరమైన న్యాయ, సమాచార హక్కు మార్గదర్శకత్వాన్ని అందిస్తూ ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రజా సమాచార అధికారుల పీఐవో బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయించడంలో కీలక పాత్ర పోషించింది. విద్యా రంగంలో సంస్కరణల కోసం విద్యా హక్కు చట్టం ఆర్టీఈ సెక్షన్ 12 1 సి ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో పేద, అణగారిన వర్గాల పిల్లలకు 25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పించేలా అధికారులను నిలదీస్తున్నారు. సరైన గుర్తింపు లేని ప్రైవేట్ పాఠశాలలు, అక్రమ ఫీజుల దందా, అగ్నిమాపక రక్షణ ప్రమాణాలు ఫైర్ సేఫ్టీ పాటించని విద్యాసంస్థలపై విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఆధారాలతో ఫిర్యాదులు చేశారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ భోజన నాణ్యత, పరిశుభ్రత, తాగునీరు, విద్యార్థుల భద్రతా ప్రమాణాలపై రాజీలేని నిఘా ఉంచారు. మరోవైపు, దేశంలో ఎక్కడైనా సరే వెనుకబడిన ప్రాంతాల సమగ్రాభివృద్ధి, పరిపాలనా వికేంద్రీకరణ జరిగి పాలన ప్రజల చెంతకు చేరాలని అఖిలపక్ష సదస్సులు, సమావేశాల ద్వారా ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తున్నారు. ప్రజా గొంతుకగా నిలబడి నేరుగా ఎన్నికల బరిలోనూ నిలిచి ప్రజల మద్దతు పొందారు. ప్రజా ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ నిరుపేదలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో రూపాయి ఖర్చు లేకుండా కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యం అందేలా పర్యవేక్షిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అక్రమాలను అడ్డుకుంటూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తున్నారు. అణగారిన వర్గాల హక్కులు, సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన దీక్షలు చేపట్టారు. జాతీయ స్థాయి అగ్ర నాయకులు, కర్తవ్య భవన్‌లోని కేంద్ర మంత్రిత్వ శాఖ అధికారులు, జాతీయ కమిషన్ల చైర్‌పర్సన్‌లను కలిసి బడుగు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం, వారి రాజ్యాంగ రక్షణల కోసం అధికారిక వినతిపత్రాలు సమర్పించి పోరాడారు. కార్యకర్తలు, న్యాయవాదులు, విద్యావంతులతో కలిసి ప్రజా ప్రయాణంఆర్టీఐఎస్ఎస్ రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ వ్యవస్థల్లోని లోపాలపై, ప్రజా సమస్యలపై పూర్తి స్థాయిలో పోరాటం చేయడానికి గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు నిబద్ధత గల కార్యకర్తలతో పాటు బలమైన న్యాయ సహకారం లీగల్ సపోర్ట్ అందించే న్యాయ నిపుణులు కూడా తోడుగా నిలవాల్సిన అవసరం ఉంది. అందరం కలిస్తేనే వ్యవస్థల్లో జవాబుదారీతనం తీసుకురావడం సాధ్యమవుతుంది. సమాజం కోసం, దేశం కోసం మనతో కలిసి ప్రయాణించి, ప్రజా సమస్యల పరిష్కారంలో పోరాడటానికి ఆసక్తి ఉన్న కార్యకర్తలు, లీగల్ ప్రతినిధులు, విద్యావంతులు, యువత నేరుగా సంప్రదించవచ్చు. ఆర్టీఐఎస్ఎస్ రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ పూర్తిగా ప్రజాహితం, సామాజిక మార్పు లక్ష్యంగా పనిచేస్తున్న సంస్థ. వ్యవస్థల్లో పూర్తి పారదర్శకత, జవాబుదారీతనం సాధించడం, పేదలకు ఉచిత విద్య-వైద్యం అందేలా చూడడమే మా లక్ష్యం. దేశంలో ఎక్కడ అన్యాయం జరిగినా సమాచార హక్కు అస్త్రంతో ప్రజల తరఫున నిలదీస్తాం. మన వంతు బాధ్యతగా గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు కార్యకర్తలు, న్యాయ బృందం, ప్రజలందరం కలిసి పనిచేసి, దేశాన్ని కాపాడుకోవడానికి ఐక్యంగా కృషి చేద్దాం. కేతావత్ బాబురాం నాయక్ ఎం.టెక్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు, ఆర్టీఐఎస్ఎస్ రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీసంప్రదించాల్సిన ఫోన్ నంబర్: 9959054491

# ఆశ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి




**తుంగతుర్తి, ఆగస్టు 22,(ప్రజా జ్యోతి):**

ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆశా కార్యకర్తల మండల అధ్యక్షురాలు మేకల జయమ్మ డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని వెంపటిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ లింగమూర్తికి వినతిపత్రం అందించి మాట్లాడారు. ఆశా కార్యకర్తలకు రూ.18వేల వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్ల అవుతున్న ఇంతవరకు అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు రాజేశ్వరి, చిత్తలూరి రామ, యాకలక్ష్మి, లీలారాణి, షమీనా, ఎలగందుల రామ, సుజాత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ఎడమకాల్వకు నీటి విడుదల చేసి రైతులను ఆదుకోవాలి

## –నిడమనూరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నూకల

**నిడమనూరు,ఆగష్టు22(ప్రజాజ్యోతి):**

నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీటి మట్టం 530 అడుగుల మేర డ్యాంలో నీరు నిల్వ ఉన్న డ్యామ్ లో కూడా 530అడుగులు స్థాయిలో నీరు వున్నందున వెంటనే ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి నల్లగొండ జిల్లా ప్రజల తాగునీటి కోసం మరియు భూగర్భ జలాలు అడుగంటి ఇబ్బందిపడుతున్న రైతులను ఆదుకోవాలని శనివారం నిడమానూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిడమనూరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నూకల వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాకే చెందిన ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిల చొరవ తీసుకొని నీటి విడుదల చేసి ఇపాటికే బోర్ల కింద నాట్లు వేసిన రైతులను , గ్రామాల్లో తాగునీటి అవసరాల కోసం చెరువులు కుంటలు నింపి ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలను ఆదుకోవాలని అందుకోసం పార్లమెంటు సభ్యులు రఘువీర్ రెడ్డి , శాసన సభ్యులు జై వీర్ రెడ్డి , ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించే విధంగా ఒత్తిడి చేసి తెలంగాణా రైతులకు అన్యాయం జరుగుతుందని,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రభుత్వం ఇన్ డైరెక్ట్ గా మేలుచేస్తుంది అనే అపోహలను తొలగించి నల్లగొండ జిల్లా రైతులను ఆదుకోవాలని కోరారు.



# కామ్రేడ్ నవీన్ మృతి కార్మికోద్యమానికి తీరని లోటు

**గరిడేపల్లి,ఆగస్టు 22(ప్రజా జ్యోతి):**



ఐఎఫ్‌టీయూ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ కామళ్ల నవీన్ తీవ్ర అనారోగ్యంతో హుజూర్‌నగర్‌కు తరలిస్తుండగా మృతి చెందారు. ఆయన మృతి కార్మికోద్యమానికి తీరని లోటని ఐఎఫ్‌టీయూ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీలు పేర్కొన్నా యి.కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ,లిఫ్ట్ వర్కర్లు, భవన నిర్మాణ కార్మికులు,హమాలీలు, గ్రామపంచాయతీ కార్మికులు,కేజీబీవీ, మోడల్ స్కూల్ హాస్టల్ వర్కర్లను ఐక్యం చేసి వారి హక్కుల కోసం ఉద్యమాలు నిర్వహించారని తెలిపారు.పీవైఎల్ జిల్లా అధ్యక్షుడిగా యువజనులను సంఘటి తం చేయడంలోనూ,తెలంగాణ ఉద్యమంలోనూ ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.గత రెండేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న నవీన్ మృతి కార్మికులు,పార్టీ శ్రేణులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఆయనకు విప్లవ జోహార్లు అర్పిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్ కుమార్,ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్‌గౌడ్

**గరిడేపల్లి,ఆగస్టు 22(ప్రజా జ్యోతి):**



బీజేపీ సూర్యాపేట జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా జనిగల శ్రీనివాస్‌గౌడ్ నియమితులయ్యారు.రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు ఆధ్వర్యంలో,రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్‌గౌడ్ ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి సహకారంతో జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కట్టుకోజు నాగేంద్రచారి ఆధ్వ ర్యంలో ఈ నియామకం జరిగిం ది.ఈ సందర్భంగా జనిగల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తన పై నమ్మకంతో కీలక బాధ్యత లు అప్పగించిన రాష్ట్ర,జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞత లు తెలిపారు.హుజూర్ నగర్ నియోజకవర్గం లో బీజేపీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో,ప్రతి పోలింగ్ బూత్‌లో పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.తనకు అప్పగించిన బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.

# మాజీ ఉపసర్పంచ్ కుటుంబానికి బీజేపీ పరామర్శ

**శాలిగౌరారం, ఆగస్టు 22: ప్రజా జ్యోతి**

నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం పెరిక కొండారం గ్రామ మాజీ ఉపసర్పంచ్ గుండ్లపెల్లి నరసింహ అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబాన్ని భారతీయ జనతా పార్టీ నాయకులు పరామర్శించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు మేడిపల్లి పాండురంగం, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు వేముల ఆంజనేయులు, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మాచర్ల శంబులు, బూత్ అధ్యక్షులు భీమనబోయిన సైదులు, సీనియర్ నాయకులు యమగాని వీరేందర్, తాడోజు ఈశ్వరాచారి, దేవరకొండ అల్లయ్య, దేవరకొండ రవికుమార్, మేడిపల్లి సత్తయ్య, దోరపల్లి రవి, నరసింహ బాల్యమిత్రుడు పెరుమాండ్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన దైద రవీందర్

**కేతపల్లి మండలం, ఆగస్టు 22: ప్రజా జ్యోతి**

కేతపల్లి మండలంలోని కొర్లపాడు, కాసనగూడ గ్రామాల్లో మృతి చెందిన కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పరామర్శించి అండగా నిలిచారు. కొర్లపాడు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రావుల వెంకయ్య యాదవ్ అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన మృతదేహంపై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అదేవిధంగా కాసనగూడ గ్రామంలో బొప్పారం గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షుడు శివయ్య బావగారు జానయ్య మృతి చెందగా, ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి దహన సంస్కారాల కోసం ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# “మేతకు వెళ్లి విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి“

**అనంతగిరి (ప్రజా జ్యోతి)**

**ఆగస్టు 22 2026**



మేతకు వెళ్లిన పాడి గేదె ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫారం విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన సంఘటన సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం రంగయ్య గూడెం గ్రామంలో చోటుచేసుకుంది.రంగయ్య గూడెంకు చెందిన పప్పుల సీతారామయ్య కు చెందిన పాడి గేదె శనివారం అమీనాబాద్ పొలాల వద్ద మేతకు వెళ్లింది. పొలాల మధ్యలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలోకి వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది.ఈ గేదె రోజుకు సుమారు 6 లీటర్ల 8 లీటర్లు పాలు ఇస్తుందని, దీని విలువ దాదాపు రూ. 1,50,000 రూపాయలు వరకు ఉంటుంది ఈమధ్యనే కొనుగోలు చేసాం అని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుతో తెలిపారు. పాడి పరిశ్రమపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న తమకు తీరని నష్టం జరిగిందని, ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరుతున్నారు.మృతి చెందిన గేదెకు నష్టపరిహారం అధికారులు చెల్లించాలని, వారు కోరారు

# బీఎల్ఏ లకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎస్ ఐ ఆర్ 2వ విడత ప్రక్రియ శిక్షణ శిబిరంలో జిల్లా అధ్యక్షుడు పున్న కైలాష్ నేతతో కలిసి పాల్గొన్న

## - ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్




**దేవరకొండ, ఆగస్టు 22, (ప్రజా జ్యోతి ) :**

దేవరకొండలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ఎస్ ఐ ఆర్–2026 రెండో విడత ప్రక్రియపై దేవరకొండ పట్టణంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన శిక్షణ శిబిరంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని బూత్ లెవెల్ ఏజెంట్లు బి ఎల్ ఎ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా రెవెన్యూ అధికారులు, బూత్ స్థాయి అధికారులు బి ఎల్ ఎ లు ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలను అందించారని తెలిపారు. ఎస్ ఐ ఆర్ కు ముందు దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గంలో 2,69,098 మంది ఓటర్లు ఉండగా, ఆగస్టు 17న ప్రచురించిన డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో 2,32,283 మంది ఓటర్లు ఉన్నారని చెప్పారు. మొత్తం 36,815 మంది ఓటర్లను వివిధ కారణాలతో తొలగించినట్లు తెలిపారు.తొలగించిన ఓటర్లలో 7,451 మంది మరణించినవారు, 7,629 మంది డూప్లికేట్ ఓటర్లు, 395 మంది ఆయా చిరునామాల్లో లేనివారు ఉన్నారని, మరో 21,313 మంది ఓటర్లు ఇతర ప్రాంతాలకు తరలివెళ్లినట్లు గుర్తించినట్లు ఎమ్మెల్యే వివరించారు.ఇప్పటికే తాజా ఓటరు జాబితాలను రెవెన్యూ అధికారులు బి ఎల్ ఓ లకు రెండు సెట్లుగా అందించారని, అందులో ఒక సెట్ బి ఎల్ ఓ వద్ద, మరో సెట్ ప్రజల పరిశీలన కోసం గ్రామాల్లో అందుబాటులో ఉంచారని తెలిపారు. ప్రజలు తమ పేర్లు, వివరాలను పరిశీలించుకుని ఏవైనా అభ్యంతరాలు లేదా మార్పులు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ప్రస్తుత ఓటరు జాబితాలో 51,427 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో 4,784 మంది నో మ్యాపింగ్ , 46,643 మంది లాజికల్ ఎర్రర్స్ కింద ఉన్నారని పేర్కొన్నారు. వీరికి సంబంధించి ఆగస్టు 27, 2026 నుంచి సెప్టెంబర్ 27, 2026 వరకులి ఆయా గ్రామాల్లోనే గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద రెవెన్యూ అధికారులు విచారణ నిర్వహిస్తారని చెప్పారు.నోటీసులు అందడంలో ఏదైనా ఇబ్బంది ఏర్పడినా, విచారణకు సంబంధించిన సమాచారం ఉన్న ప్రతి ఓటరు నిర్ణీత తేదీన తప్పనిసరిగా హాజరై తమ వద్ద ఉన్న ఆధారాలను సమర్పించాలని ఎమ్మెల్యే సూచించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన 12 రకాల డాక్యుమెంట్లలో అందుబాటులో ఉన్న ఆధారాలనులి బి ఎల్ ఓ లు, ఎం ఆర్ ఓ లకు సమర్పించి తమ ఓటు హక్కును కాపాడుకోవాలని కోరారు.18 సంవత్సరాలు నిండినప్పటికీ ఓటరు జాబితాలో పేరు లేని వారు కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునేందుకు మీ–సేవ ద్వారా ఫారం–6 లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇందుకు సెప్టెంబర్ 16, 2026 వరకు అవకాశం ఉందని, వచ్చిన క్ అభ్యంతరాలను పరిశీలించి తుది ఓటరు జాబితాలో అర్హులైన వారిని నమోదు చేస్తారని చెప్పారు. తుది ఓటరు జాబితా అక్టోబర్ 19, 2026న ప్రచురించనున్నట్లు తెలిపారు.2002 ఓటరు జాబితాతో ప్రస్తుతం ఉన్న 2025 ఓటరు జాబితాలో తేడాలు ఉన్న సందర్భాల్లోనే సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరి ఓటు హక్కును పరిరక్షించేందుకు అధికారులు, పార్టీ బూత్ స్థాయి ప్రతినిధులు సమన్వయంతో




పనిచేయాలని సూచించారు.దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో ఓటర్లకు సేవలు మరింత సులభంగా అందించేందుకు మున్సిపల్ కమిషనర్‌ను అదనపు ఏఈఆర్వో గా నియమించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో గతంతో పోలిస్తే అదనంగా 12 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, మొత్తం పోలింగ్ కేంద్రాల సంఖ్య 338కు చేరిందని వెల్లడించారు.ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండి, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షణకు కృషి చేయాలని ఎమ్మెల్యే బాలు నాయక్ పిలుపునిచ్చారు. ప్రజలకు సరైన అవగాహన కల్పిస్తూ, ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, ఎస్ ఐ ఆర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, పట్టణ మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శులు, దేవరకొండ నియోజకవర్గం అన్ని మండలాల అధ్యక్షులు, కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఏలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

---

# ఎస్ఐఆర్ పై బీఎల్వో లతో సమీక్ష

**నిడమనూరు, ఆగష్టు 22(ప్రజాజ్యోతి):**

నిడమనూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎస్ ఐఆర్ ప్రక్రియపై బీఎల్వో లతో శనివారం సమీక్ష నిర్వహించినట్లు తహశీల్దార్ జంగాల కృష్ణయ్య తెలిపారు. నాన్ లింక్ ఇన్యూమరేషన్ ఫారాలకు నేటి నుంచి నోటీసులు అందిస్తామని చెప్పారు. గుర్తింపు లేని ఓటర్లు తప్పనిసరిగా ఎంఆర్వో రెసిడెన్సీ వెరిఫికేషన్ సర్టిఫికెట్ సమర్పించాలని సూచించారు. సంబంధిత ధ్రువీకరణ పత్రాలను ఇన్యూమరేషన్ ఫారంతో అందించాలని తెలిపారు.ఈకార్యక్రమంలో ఎన్నికల ఇంచార్జ్ డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ ,ఎంఆర్ ఐలు సైదులు , ఎన్ఆర్ఐ ఆఫీజ్, సూపర్ వైజర్ లు బి అంజి,జే ఈశ్వర్,బి. సైదులు , మోహన్ కృష్ణ,,బిఎల్వో లు బారెడ్డీ అనుషా రెడ్డి ,తదితరులు ,పాల్గొన్నారు.



# కడారి కవితను పరామర్శించిన... కంచర్ల భూపాల్‌రెడ్డి

## - గుండె రక్తనాళంలో స్టెంట్ అమర్చించుకున్న మాజీ ఎంపీటీసీకి పరామర్శ..

## - రివర్ నిమ్స్‌లో చికిత్స పొందుతున్న కడారి కవితను పరామర్శించిన..

## - బి ఆర్ ఎస్ నాయకులు.



**నల్లగొండ ఆగస్టు 22,(ప్రజా జ్యోతి ):**

కనగల్లు మండలం రేగట్టే గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కడారి కృష్ణయ్య సతీమణి, రేగట్టే మాజీ ఎంపీటీసీ కడారి కవిత గుండె సంబంధిత అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. గుండె రక్తనాళంలో స్టెంట్ అమర్చించుకుని రివర్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కడారి కవితను నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి పరామర్శించారు.ఆమె ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న భూపాల్‌రెడ్డి, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. కవిత త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, అన్నెపర్తి మాజీ సర్పంచ్ మేకల అరవింద్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ పొగాకు గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# 22A నిషేధిత జాబితాతో రియల్ ఎస్టేట్ రంగం

# కుదేలు రమావత్ రవీంద్ర కుమార్ ధ్వజం

**దేవరకొండ, ఆగస్టు 22,( ప్రజా జ్యోతి ) :**



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల వల్ల రియల్ ఎస్టేట్ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తీవ్రంగా మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన రేవంత్ భూ దోపిడి పథకం 22ఏ కారణంగా సామాన్య ప్రజల ఆస్తులపై అక్రమ ఆంక్షలు విధిస్తున్నారని ఆయన ఆరోపించారు.ప్రజలకు అవసరాలు రాష్ట్రంలో సొంత ఇళ్లు, ప్లాట్లు, సాగు భూములు అమ్మాలన్నా.. కొనాలన్నా సామాన్యులకు రిజిస్ట్రేషన్ ఆఫీసుల్లో నరకం కనిపిస్తోందని దుయ్యబట్టారు.అత్యవసర సమయంలో ఆస్తులు అమ్ముకోలేని దుస్థితి పిల్లల చదువులు, పెళ్లిళ్లు, వైద్య ఖర్చులు వంటి అత్యవసర సమయాల్లో కూడా ప్రజలు తమ సొంత ఆస్తులను అమ్ముకోలేక తీవ్రమైన మానసిక ఆవేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు.నాయకుల దోపిడీకి సామాన్యులు బలి కావద్దు 22ఏ నిషేధిత జాబితా పేరుతో కాంగ్రెస్ నాయకులు తెరవెనుక భూ దోపిడీకి పాల్పడుతున్నారని, వారి స్వార్థ ప్రయోజనాల కోసం సామాన్య ప్రజలను బలి చేయవద్దని హెచ్చరించారు.ప్రభుత్వానికి డిమాండ్ 22ఏ నిషేధిత భూముల జాబితాపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని, గందరగోళాన్ని తొలగించి సామాన్యుల ఆస్తుల రిజిస్ట్రేషన్లకు ఉన్న అడ్డంకులను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రియల్ ఎస్టేట్ రంగాన్ని, సామాన్య ప్రజలను కాపాడకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజలతో కలిసి పోరాటాలు చేస్తామని రమావత్ రవీంద్ర కుమార్ హెచ్చరించారు.

# ఉచిత కంటి వైద్య శిబిరంలో చికిత్స పొందిన వారికి అద్దాల పంపిణీ

**నకిరేకల్: ఆగస్టు 22 ప్రజా జ్యోతి**





నకిరేకల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో చికిత్స పొందిన వారికి శనివారం కంటి అద్దాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు అద్దాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా నకిరేకల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తామని తెలిపారు. అవసరమైన వారికి కంటి పరీక్షలు, చికిత్సలు అందించడంతో పాటు అవసరమైన వారికి ఆపరేషన్లు చేయించి, అనంతరం కంటి అద్దాలను కూడా ఉచితంగా అందిస్తామని పేర్కొన్నారు.కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రజలు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో వైద్యులు, ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పీఏసీఎస్‌కు ప్రత్యామ్నాయ పీఐసీ కమిటీ

**- ఛైర్మన్ పాక మల్లేశం యాదవ్**

**- వైస్ ఛైర్మన్ కొట్టం కరుణాకర్ రెడ్డి ఎన్నిక**

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి):**





పోచంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్)కు ప్రత్యామ్నాయ నాన్ అఫీషియల్ పీఐసీ కమిటీని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు వ్యవసాయ, సహకార శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.కమిటీ చైర్మన్‌గా పాక మల్లేష్ యాదవ్, వైస్ చైర్మన్‌గా కొట్టం కరుణాకర్ రెడ్డిని నియమించారు. సభ్యులుగా సామల రాజిరెడ్డి, గుండ్ల వేణు, రావుల అనిల్, వరాల రామచంద్రరెడ్డి, చెక్క వెంకటేశం, దేశట్ల మల్లేష్, ఆర్ల ఇలయ్య, యాట కైలాసం, పవిరాల లింగమ్మ, రామావత్ చంద్రు, సారిపల్లి రాములమ్మలను నియమించారు.ఈ పీఐసీ కమిటీ ఆరు నెలల పాటు లేదా పీఏసీఎస్ ఎన్నికలు జరిగే వరకు కొనసాగుతుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అనంతరం పలువురు నూతన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శ

నకిరేకల్: ఆగస్టు 22 ప్రజా జ్యోతి

నకిరేకల్ నియోజకవర్గంలోని పలువురు మృతుల కుటుంబాలను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. నకిరేకల్ మండలం నోముల గ్రామానికి చెందిన సర్పంచ్ నాగరాజు, చందంపల్లి గ్రామానికి చెందిన పాలడుగు బాలమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో వారి మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అలాగే నార్కెట్‌పల్లి మండలం ఔరవాణి గ్రామానికి చెందిన నడిగోటి పాలనరసింహ అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన బొందల రఘుపతి కుమారుడు ఇటీవల పాము కాటుకు గురై మృతి చెందడంతో కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటానని ఎమ్మెల్యే వేముల వీరేశం భరోసా ఇచ్చారు.



## శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం..

### - పట్టణంలో రాత్రి పూట "ఆపరేషన్ చబుత్రా"

### - ఎస్ ఐ బండి.సాయి ప్రశాంత్

హాలియా, ఆగస్టు22(ప్రజా జ్యోతి)






పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీసులు అర్ధరాత్రివేళల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. శుక్రవారం ఎన్ ఫోర్స్ మెంట్ డ్రైవ్ లో భాగంగా అర్ధరాత్రి వేళల్లో పట్టణంలోని ప్రధాన కూడళ్ళు, రహదారులపై అనుమానాస్పదంగా తిరుగుతున్న 25 మంది యువకులను పోలీసులు అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించి తల్లిదండ్రుల సమక్షంలో హెచ్చరించి పంపించారు. అలాగే సరైన పత్రాలు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా రహదారులపై తిరుగుతున్న 10 ద్విచక్ర వాహనాలు 1 కారును సీజ్ చేసి స్టేషన్ కు తరలించారు. రాత్రి వేళల్లో యువకులు గుమి గూడే ప్రాంతాలపై నిరంతరం నిఘా ఉంచాలని బహిరంగ ప్రదేశాల్లో న్యూసెన్స్ చేయడం, మద్యం సేవించడం, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించే వారిపై ఉక్కు పాదం మోపాలని ఎస్పి శరత్ చంద్ర పవార్ అధికారులను ఆదేశించారు. చట్టాన్ని ఉల్లంఘించేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చెప్పారు. పట్టణ ప్రజలు, యువత బాధ్యతాయుతంగా నడుచుకోవాలని రాత్రి వేళల్లో అనవసరంగా వీధుల్లో గుమి గూడటం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చట్టవిరుద్ధమైన పనులకు దూరంగా ఉండాలని హాలియా ఎస్ ఐ సాయి ప్రశాంత్ విజ్ఞప్తి చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

## స్వచ్ఛత పక్వాడా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహణ

భువనగిరి ఆగస్ట్ 22 ప్రజా జ్యోతి

భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మై భారత్ నవభారత్ యూత్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛత పక్వాడా, హర్ ఘర్ తిరంగా ర్యాలీ మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నవభారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సరగడ కరుణ్ పాల్గొని యువత, విద్యార్థులకు స్వచ్ఛత, దేశభక్తి మరియు సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు వెంకటేశం, హరికృష్ణ, ఇమ్రాన్, శ్రీనివాస్ రెడ్డి, సుమా, అవనీధర్, నర్సింహ, నవభారత్ యూత్ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. దేశభక్తి, పరిశుభ్రత, సామాజిక బాధ్యత వంటి విలువలను యువతలో పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని నిర్వాహకులు తెలిపారు.







## బాధిత కుటుంబానికి పరామర్శ

నార్కట్‌పల్లి, ఆగస్టు 22( ప్రజా జ్యోతి):

మండలపరిధిలోని చెర్వుగట్టు గ్రామానికి చెందిన దాసోజు పద్మ మృతి చెందడంతో వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన చెర్వుగట్టు సర్పంచ్ నేతకాని కృష్ణయ్య. వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలా ఆదుకుంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ వారాల రమేష్, దాసోజు నర్సింహా చారి, దాసోజు హరి శంకర్, వంపు శివ, బద్దుల శంకర్, వంటేపాక రామలింగయ్య, శేఖర్, సాయి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన భోజనం . సర్పంచ్

నాగారం ఆగస్టు 22 ప్రజా జ్యోతి.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం ద్వారా నాణ్యమైన భోజనం అందిస్తుంది అని ఈటూర్ సర్పంచ్ వంగూరి దామోదర్ అన్నారు. శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే మెనూ ను తప్పక అమలు చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థుల తో కలిసి భోజనం చేశారు. ఆయన వెంట ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఉన్నారు.



## వివో భవనానికి శంకుస్థాపన చేసిన : కీసర సంతోష్ రెడ్డి

మోతె ఆగస్టు 22 (ప్రజాజ్యోతి ):



మండల పరిధిలోని రాంపురం తండా లో కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఎన్ ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో 10,00,000 /-(పది లక్షల రూపాయలతో) మంజూరు చేసిన నూతన వివో బిల్డింగ్ కు శంకుస్థాపన చేసిన మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి. మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోతు సత్తెమ్మ శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షులు లక్ముడు, కాంగ్రెస్ నాయకులు కొర్ర రాములు నాయక్, పొట్టి, బానోతు రమేష్ వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎనామలిస్ ఓటర్లకు నోటీసుల పంపిణీపై బీఎల్ఓలకు శిక్షణ...

## - నోటీసుకు సమాధానం ఇవ్వకపోతే ఓటు గల్లంతే

## - చండూర్ ఆర్డీవో శ్రీదేవి వెల్లడి



**నాంపల్లి, ఆగస్టు, 22(ప్రజా జ్యోతి ):**


మునుగోడు నియోజకవర్గం ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజనల్ భాగంగా నియోజకవర్గంలో ఏఈఆర్ఓ, ఎంపీడీవోలు తో కలిసి అన్ మ్యాపింగ్ మరియు ఎనామలిస్ ఓటర్లకు నోటీసులు పంపిణీ చేయడానికి బిఎల్ఓ మరియు సూపర్వైజర్లకు నాంపల్లి ఎంపీడీవో కార్యాలయంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చండూర్ ఆర్డీవో శ్రీదేవి హాజరై ప్రసంగించారు. ఓటరు జాబితాలో అనుమానాస్పదంగా ఉన్న ఏనామాలిస్ (అసాధారణ) ఫిర్యాదులు 470, పేరు కరెక్షన్ 3154, బి ఎల్ ఓల ద్వారా 3624 ఓటర్లకు నోటీసులు జారీ చేయడంతో పాటు, క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓ)లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓటరు జాబితాలో ఒకే వ్యక్తి పేరుతో పలు చోట్ల నమోదైన ఓట్లు, చిరునామా మారిన వారు, మరణించిన వ్యక్తుల పేర్లు, ఇతర కారణాలతో అనుమానాస్పదంగా ఉన్న నమోదులను అధికారులు పరిశీలించారు. ఇదిలా ఉండగా బీఎల్ఓలకు నిర్వహించిన శిక్షణలో ఓటరు జాబితా పరిశీలన, ఇంటింటి సర్వే, ఓటర్ల వివరాల ధ్రువీకరణ, మార్పులుచేర్పులు, తొలగింపులకు సంబంధించిన నిబంధనలపై అవగాహన కల్పించారు. ప్రతి ఓటరుకు సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి తప్పులు లేకుండా జాబితాను రూపొందించాలని అధికారులు సూచించారు. ఓటరు జాబితా పారదర్శకంగా ఉండేలా ప్రతి ఒక్కరూ అధికారులకు సహకరించాలని, నోటీసులు అందుకున్న వారు నిర్ణీత సమయంలో స్పందించి తమ వివరాలను ధ్రువీకరించుకోవాలని అధికారులు కోరారు. శిక్షణ పొందిన బీఎల్ఓలు తమ పరిధిలోని ఓటర్లకు అవసరమైన సమాచారం అందిస్తూ, జాబితా సవరణ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఇందులోనే భాగంగా సోమవారం మునుగోడు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అంబటి ఆంజనేయులు, మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ శర్మ,రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న జగన్మోహన్ జన్మదిన వేడుకలు



**రామన్నపేట ఆగస్టు 22 ప్రజా జ్యోతి.**


రామన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు పున్న జగన్మోహన్ జన్మదినం సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ ఆధ్వర్యంలో సుభాష్ సెంటర్లో కేక్ కట్ చేసి కార్యకర్తలకు మిఠాయి పంపిణీ చేసిన .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోటే రమేష్ ,మొహమ్మద్ నాసర్ ,వనం చంద్రశేఖర్ ,సాల్వేర్ అశోక్ ,జెల్లా వెంకటేశం, బొడ్డు సాలయ్య ,బొడ్డు శంకరయ్య, పెద్దగోని వెంకటేష్, కేశవదాసు వెంకటేశం, మేడి రాములు, కొమ్ము రామస్వామి, మోటి మహేష్, బండ లింగస్వామి, నకిరేకంటి సుదర్శన్, రుద్రాల విక్కీ, మొహమ్మద్ రిజ్వాన్, మహమ్మద్ జానీ,కోనూరు కృష్ణ, రామచంద్రారెడ్డి, మద్దపురి ఐలయ్య ,గోగు హరి ప్రసాద్, మేడి స్వామి, కన్న గంటల రాహుల్, చెరుకూరి నవీన్, పున్న అమరేందర్, అప్పం గోయల్ ,గుండు శాంతి కుమార్, పున్న వెంకటేశం, రాపర్తి వెంకటరామిరెడ్డి, మొహమ్మద్ అజార్, కక్కిరేణి రవీందర్, చింతల కృష్ణ, కేశవదాసు ఉదయ్, భైరబోయిన శోభ ,తదితరులు పాల్గొన్నారు.




# నేడు సీనియర్ పాత్రికేయులు ఇబ్రహీం సంతాప సభ

**రామన్నపేట ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)**

ఈనెల 24 సోమవారం రోజున ఆంధ్రజ్యోతి సీనియర్ పాత్రికేయులు మొహమ్మద్ ఇబ్రహీం సంతాప సభ మండల కేంద్రంలోని దుర్గయ్య కాంప్లెక్స్ లోని మినీ ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు సీనియర్ పాత్రికేయులు కనతాల శశిధర్ రెడ్డి, బూరుగు వెంకటేశం శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 1975 నుండి 2026 వరకు సుమారు 51 సంవత్సరాలు పాత్రికేయ వృత్తిలో కొనసాగిన ఇబ్రహీం ఉన్నతమైన విలువలతో పాత్రికేయవృత్తిని కొనసాగించారని వారు తెలిపారు. ఈ సంతాప సభకు ఆయనతో అనుబంధం ఉన్న ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, అభిమానులు, తోటి పాత్రికేయులు విచ్చేసి ఆయన చిత్రపటానికి నివాళులర్పించాలని కోరుతున్నాం.




# జీవో నెంబర్ 97 ను వెంటనే రద్దు చేయాలి

**నాంపల్లి, ఆగస్టు, 22(ప్రజా జ్యోతి):**



జీవో నెంబర్ 97 వెంటనే రద్దు చేయాలని బిఆర్ఎస్ యువజన నాయకుడు బుడిగపాక గోవర్ధన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాంపల్లి లో అయన మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యను 'శక్తి' ( స్కిల్ హ్యూమన్ క్యాపిటల్ అండ్ నాలెడ్జ్ ట్రైనింగ్ ఇనిషియేటివ్స్ ) విభాగంలో విలీనం చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని అన్నారు. పిపిపి మోడ్ లోకి తీసుకెళ్లడం వల్ల ప్రభుత్వ విద్యా సంస్థలను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టే ప్రమాదం ఉందని. ఇదే జరిగితే పేద, మధ్య తరగతి విద్యార్థులు సాంకేతిక విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వ కళాశాలలను కొనసాగించాలని డిమాండ్ చేశారు.

# సెప్టెంబర్ 2నాటికి గ్రామాల సర్వే పూర్తి చేయాలి...!

**- డివిజన్ గణాంక అధికారి రవీందర్ రెడ్డి**

**మిర్యాలగూడ, ఆగస్టు 22,(ప్రజాజ్యోతి):**

జనాభా గణన –2027లో భాగంగా గ్రామ వివరాల (విలేజ్ డిక్షనరీ) సర్వే సెప్టెంబర్ 2 నాటికి సజావుగా చేపట్టాలని మిర్యాలగూడ డివిజన్ గణాంక అధికారి ఆర్. రవీందర్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ సైదిరెడ్డిలు కోరారు. శనివారం మిర్యాలగూడ తహసీ ల్దార్ కార్యాలయంలో జరిగిన జనాభా గణన సూపర్ వైజర్లు, గ్రామ పరిపాలన అధికారుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామ వివరాలు సేకరణలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, ఆశా వర్కర్ల, ఎఎన్ఎంల సహకారం తో సజావుగా సర్వే నిర్వహించాలని వారు కోరారు. వెంటనే సర్వే ప్రారంభించి సెప్టెంబర్ 2 కల్లా పూర్తి చేయాలని వారు కోరారు. గతంలో కుటుంబ సభ్యుల సర్వే విజయవంతం చేసినట్టు గ్రామ వివరాల సర్వే విజయవంతం చేయాలన్నారు.ఈ సమావేశంలో మిర్యాలగూడమండలం లోని ఐసిడిఎస్ సూపర్ వైజర్లు,జిపిఓలు పాల్గొన్నారు.



# ఈనెల 24 సోమవారం రోజునసీనియర్ పాత్రికేయులు ఇబ్రహీం సంతాప సభ

**రామన్నపేట ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో ఈనెల 24 సోమవారం రోజున ఆంధ్రజ్యోతి సీనియర్ పాత్రికేయులు మొహమ్మద్ ఇబ్రహీం సంతాప సభ మండల కేంద్రంలోని దుర్గయ్య కాంప్లెక్స్ లోని మినీ ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు సీనియర్ పాత్రికేయులు కనతాల శశిధర్ రెడ్డి, బూరుగు వెంకటేశం శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 1975 నుండి 2026 వరకు సుమారు 51 సంవత్సరాలు పాత్రికేయ వృత్తిలో కొనసాగిన ఇబ్రహీం ఉన్నతమైన విలువలతో పాత్రికేయవృత్తిని కొనసాగించారని, వారు తెలిపారు,ఈ సంతాప సభకు ఆయనతో అనుబంధం ఉన్న ప్రజాప్రతినిధులు, రాజకీయాలకతీతంగా నాయకులు, అభిమానులు, తోటి పాత్రికేయులు విచ్చేసి ఆయనకు నివాళులర్పించాలని ఈ సందర్భంగా ఒక ప్రకటనలో కోరడమైనది.




# గ్రామాభివృద్ధి పనుల్లో అలసత్వం వద్దు

**- నిర్దేశిత గడువులోగా 'వీబీజీ రామ్-జీ' పనులు పూర్తి చేయాలి**

**- క్షేత్రస్థాయిలో సమస్యలుంటే వెంటనే పరిష్కరించుకోవాలి**

**- అధికారుల సమీక్షలో జడ్పీ సీఈవో ఎన్.శోభారాణి దిశానిర్దేశం**





**చౌటుప్పల్, ఆగస్టు 22 ( ప్రజా జ్యోతి ):**

గ్రామీణ ప్రాంతాల సమగ్ర ప్రగతే ధ్యేయంగా ప్రభుత్వం అమలు చేస్తున్న 'వీబీజీ రామ్-జీ' పథకం పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా జడ్పీ సీఈవో, క్లస్టర్ నోడల్ అధికారిణి ఎన్.శోభారాణి ఆదేశించారు. చౌటుప్పల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో చౌటుప్పల్, రామన్నపేట, సంస్థాన్ నారాయణపురం మండలాల అధికారులతో క్లస్టర్ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ఎంపిక చేసిన పనులను క్షేత్రస్థాయిలో గుర్తించి తక్షణమే గ్రౌండింగ్ చేయాలన్నారు. భూగర్భ జలాల పెంపునకు ఉపకరించే జలనరి, ఫామ్‌పాండ్స్, సోక్‌పిట్స్, మ్యాజిక్ సోక్‌పిట్స్, నిరుపయోగంగా ఉన్న బోర్‌వెల్స్ రీఛార్జి పనులను అన్ని గ్రామాల్లో గుర్తించి యుద్ధప్రాతిపదికన చేపట్టాలని స్పష్టం చేశారు.ప్రభుత్వ నిధులు సద్వినియోగమయ్యేలా పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ఎక్కడా అలసత్వానికి తావివ్వరాదని తేల్చిచెప్పారు. క్షేత్రస్థాయిలో సమస్యలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి సత్వరం పరిష్కరించుకోవాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించినా, పనుల్లో జాప్యం జరిగినా శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.
క్షేత్రస్థాయి యంత్రాంగం నిరంతరం సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్, రామన్నపేట, సంస్థాన్ నారాయణపురం మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ఏపీవోలు, ఏపీఎంలు, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సాంకేతిక సహాయకులు , సెర్ప్ సీసీలు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసుల సత్వర పరిష్కారమే లక్ష్యం..

**- న్యాయ, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేయాలి..- జిల్లా జడ్జి పి. వసంత్**





**నల్లగొండ ఆగస్టు 22,(ప్రజా జ్యోతి ):**

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులను సత్వరంగా పరిష్కరించడంతో పాటు, నేరస్థులకు శిక్షలు పడేలా పకడ్బందీ దర్యాప్తు చేపట్టాలని జిల్లా జడ్జి పి. వసంత్ సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో పెండింగ్ కేసుల పరిష్కారం, కోర్టు శిక్షల శాతం పెంపుపై న్యాయ, పోలీసు, జిల్లా పరిపాలన శాఖల సమన్వయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా జడ్జి పి. వసంత్, కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...క్రిమినల్, ప్రాక్టికల్, అండర్ ట్రయల్, ఎన్‌బీడబ్ల్యూ, పరారీ నిందితుల కేసుల పురోగతిపై సమీక్షించారు. పెండింగ్ కేసులను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి, ప్రతి కేసుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి త్వరితగతిన పరిష్కరించాలని నిర్ణయించారు.

**జిల్లా జడ్జి పి. వసంత్:**

న్యాయ, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు సత్వర న్యాయం అందించాలి. కొండమల్లేపల్లి నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపల్ కల్లు రూపా రెడ్డి హత్య కేసును శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలతో త్వరగా ఛేదించిన పోలీసులను అభినందించారు.

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్:**

పెండింగ్ కేసుల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. న్యాయ ప్రక్రియలో ఎదురయ్యే పరిపాలనా సమస్యలను సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు.

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్:**

కేసుల దర్యాప్తు ప్రారంభ దశ నుంచే పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, న్యాయశాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కోర్టు విచారణ వేగవంతం అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎన్‌బీడబ్ల్యూ కేసుల్లో పరారీ నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, అండర్ ట్రయల్ కేసుల్లో జాప్యం లేకుండా చూడాలని సమావేశంలో నిర్ణయించారు. సమావేశంలో అడిషనల్ జడ్జి కే. కవిత, డీఎస్పీలు, సీఐలు, ఎస్‌హెచ్‌ఓలు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, కోర్టు డ్యూటీ అధికారులు, న్యాయశాఖ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పోరాటాల కమ్యూనిస్టు యోధుడు సురవరం ప్రథమ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు

**మిర్యాలగూడ, ఆగస్టు 22,( ప్రజాజ్యోతి ):**

కమ్యూనిస్టు పోరాటాల యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి అని అన్నారు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు. మిర్యాలగూడ సిపిఐ పార్టీ కార్యాలయంలో శనివారం సురవరం సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా బంటు వెంకటేశ్వర్లుమాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి దశ నుండే విద్యార్థుల సమస్యల పట్ల పోరాటాలు నిర్వహించి పరిష్కారం చేసినారన్నారు.సిపిఐ పార్టీ ఉమ్మడిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ కార్యదర్శిగా, పనిచేసి పార్టీకి ఎంతో ప్రతిష్ట పెంచినారన్నారు. అంతే కాకుండా ప్రజా ప్రతినిధిగా నల్లగొండ నుంచి రెండుసార్లు ఎంపీగా ఎన్నికై పార్లమెంటులో తనదైన శైలిలో ప్రభుత్వాలని ప్రజా సమస్యలు, విధానాలపై ప్రశ్నలతో గడగడలాడించినటు వంటి వ్యక్తి సురవరం సుధాకర్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లాలో ఫ్లోరై డ్ సమస్యలపై పరిష్కారానికి,సాగునీటి ప్రాజెక్టులు సాధనకు ప్రాజెక్టులపనులు దశాబ్ద కాలంగానిలిచిపోవడంతో రైతులు మరియు ప్రజల ప్రయోజనాల కోసం సిపిఐ ఆధ్వర్యం లో ఉమ్మడి మహబూబ్ నగర్,నల్లగొండ జిల్లాలో ముఖ్యంగా ఎస్ఎల్బీసీ శ్రీశైలం ఎడమ గట్టు కాలువ



సొరంగమార్గం పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ అనేక ఉద్యమాలు,ప్రచార యంత్రాలు,పాదయాత్రలు నిర్వహించిన ఘనత సుధాకర్ రెడ్డి దేనన్నారు.అంతేకాక సుధాకర్ రెడ్డి ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు.డిండి ప్రాజెక్టు కోసం పాద యాత్ర చేపట్టి ప్రభుత్వ లకు కనువిప్పయ్యే విధంగా వారు ఉద్యమాలు చేసినారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య,మండల సమితి సభ్యులు సాలె జగన్, బంటు రాజేశ్వరి, ఎస్కే షమీం,బంటు బుచ్చయ్య,ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి లోకేష్,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు

**మిర్యాలగూడ,ఆగస్టు 22, (ప్రజాజ్యోతి):**

ఆత్మ ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలం ఆలగడప రైతువేదికలో శనివారం ఆర్పిఎల్ ఆధారిత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి వల్లోజు వినోద్ కుమార్, అసిస్టెంట్ కె.జగదీశ్వర్ రెడ్డి, కెవికె శాస్త్రవేత్త రాములమ్మ, మండల వ్యవసాయ అధికారి ఎం.ఋష్యేంద్రమణి పలు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం ప్రాధాన్యత ను వివరించారు. రసాయన ఎరువులు, పురుగు మందులపై ఆధారపడకుండా ప్రకృతి సిద్ధమైన వనరులను వినియోగించడం, జీవామృతం, కషాయాలు వంటి దేశీయ పద్ధతులను ఉపయోగించడం ద్వారా భూసారాన్ని కాపాడుకోవడంతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చన్నారు.ప్రకృతి వ్యవసాయంలో జీవామృతం వినియోగం, భూమి ఆరోగ్య పరిరక్షణ, తక్కువ పెట్టుబడితో సాగు, ఆరోగ్యకర ఆహార ఉత్పత్తుల సాధన ముఖ్య లక్ష్యాలని వివరించారు. వాతావరణ పరిస్థితులను దృష్టి లో ఉంచుకుని వరి సాగుకు ప్రత్యామ్నాయంగా తక్కువ నీటి అవసరం ఉన్న పంటల ను సాగు చేయాలని రైతులకు సూచించారు. ముఖ్యంగా కంది, పెసర, మిను ములు, నువ్వులు, జొన్న, సజ్జ, ఆముదం వంటి ప్రత్యామ్నాయ పంటలను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సాగు చేసుకోవాలని సూచించారు. రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తూ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ బ్రహ్మానందరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బిటీఎం గిరి, ఎఇఓలు అఫ్రీన్, నాగయ్య, అలగడప సర్పంచ్ ఇంద్రపల్లి కుమారి, ఇంద్రపల్లి శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, సైదులు, విజయ్ కుమార్ పాల్గొన్నారు.



# ప్రణవానంద ప్రభూజీ దివ్య ప్రవచనం జయప్రదం చేయండి

**హాలియా,ఆగస్టు22(ప్రజా జ్యోతి)**

హాలియా పురపాలక పరిధిలోని శ్రీ సీతారామచంద్రస్వామి సహిత శ్రీ స్వయంభూ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో ఆదివారం సాయంత్రం ప్రసిద్ధ ఆధ్యాత్మిక వేత్త ప్రణవానంద ప్రభూజీ చేత దివ్య ప్రవచన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు.ఈ ఆధ్యాత్మిక మహోత్సవానికి పరిసర ప్రాంత భక్తులు, మహిళలు విశేష సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని దేవాలయ చైర్మన్ మేడేపల్లి మోహన్ రావు కోరారు.ఈ ప్రవచన మహోత్సవానికి ప్రముఖ రాజకీయ,ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా విచ్చేయ నున్నారు.మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి,ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, ఎమ్మెల్సీలు ఎం.సి.కోటి రెడ్డి, కేతావత్ శంకర్ నాయక్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి,వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,పారిశ్రామికవేత్త చిట్టిప్రోలు యాదగిరి,కొత్తపల్లి పిఎసిఎస్ చైర్మన్ రిక్కల మధుసూదన్ రెడ్డి పాల్గొననున్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మోహన్ రావు మాట్లాడుతూ నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు.ప్రవచన కార్యక్రమానికి విచ్చేసే స్వామివారికీ,విశిష్ట అతిథులకు సాంప్రదాయ కోలాటాలు,చక్క భజనల నడుమ ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.



అదేవిధంగా పాఠశాల విద్యార్థులచే ప్రత్యేక సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు భక్తులను విశేషంగా అలరించనున్నాయి.కావున భక్తులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందాలని ఆలయ కమిటీ కోరింది.

# గాయత్రీ జపంతో ప్రశాంతత.. ప్రతి ఒక్కరూ ఆచరించాలి: నూతనగంటి జగన్

**కొండమల్లేపల్లి, ఆగస్టు 22,(ప్రజాజ్యోతి):**

గాయత్రీ జపంతో మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని, ప్రతి ఒక్కరూ గాయత్రీ జపాన్ని ఆచరించాలని అఖిల విశ్వ గాయత్రీ పరివార్ కొండమల్లేపల్లి సభ్యులు నూతనగంటి జగన్ అన్నారు. శనివారం కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరు యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయ స్వామిదుర్గామాత ఆలయం వద్ద ఏకకుండ గాయత్రీ యజ్ఞాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నూతనగంటి జగన్ మాట్లాడుతూ, ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో రావాలని, ఆలయాలు మరింత అభివృద్ధి చెందాలని ప్రతి శనివారం గాయత్రీ యజ్ఞం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆలయాల అభివృద్ధికి సర్పంచ్ పసునూరు యుగంధర్ రెడ్డి ప్రోత్సాహం అందించడం శు భపరిణామమన్నారు. ప్రతిరోజు ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించడం కూడా మంచి విషయమని పేర్కొన్నారు.యజ్ఞంలో పాల్గొన్న భక్తులకు లాటరీ ద్వారా బుజ్జమ్మ అనే భక్తురాలికి దుర్గామాత అమ్మవారి చీరను అందజేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రతి శనివారం ఉదయం 11 గంటలకు శ్రీ ఆంజనేయ స్వామిదుర్గామాత ఆలయం వద్ద గాయత్రీ యజ్ఞం నిర్వహిస్తామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.ఈ కార్యక్రమంలో ఏరుకొండ రాము, తోటపల్లి కృష్ణ, నడ్డి శంకర్, జయ, లచ్చి రామ్ నాయక్, నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎండిన బోర్లు... వేగంగా స్పందించిన చైర్మన్ చింతల

**హాలియా,ఆగస్టు22(ప్రజా జ్యోతి)**

హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 10,11,12 వ వార్డులలో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొంది.భూగర్భ జలాలు అడుగంటి స్థానిక బోర్లు పూర్తిగా ఎండిపోవడంతో వార్డు ప్రజలు నీటి కోసం తీవ్ర అవస్థలు పడుతున్నారు.ఈ సమస్యపై స్పందించిన స్థానిక కౌన్సిలర్లు, వెంటనే పరిస్థితిని మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.సమస్య తీవ్రతను గుర్తించిన చైర్మన్ చంద్రారెడ్డి తక్షణమే స్పందించి అనుముల వాగులో కొత్తగా ఇసుక బోరు వేయించారు.దీంతో తాగునీటి సరఫరా పునరుద్ధరణ జరిగి, కాలనీవాసులకు ఊరట లభించింది.భవిష్యత్తులో నీటి సమస్య తలెత్తకుండా అనుముల గ్రామంలోని మరికొన్ని ప్రైవేట్ బోర్లను అధికారులతో కలిసి పరిశీలించారు.అవసరమైతే వాటిని కూడా



వినియోగించుకుని ప్రజలకు నిరంతరం తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సలహాదారులు ఎడవల్లి రంజిత్,తక్కెళ్ళపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రామలింగేశ్వరస్వామి ఆలయానికి అన్నపూర్ణ పురస్కారం

## - సతీష్‌కుమార్ శర్మకు గురు పురస్కారం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 22(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర సహిత త్రిశక్తి అయ్యప్ప ఆంజనేయస్వామి దేవాలయానికి దక్షిణ భారతదేశంలోని ప్రముఖ దేవాలయాలకు మహాశాస్త సేవా సంఘం అందించే ప్రతిష్టాత్మక అన్నపూర్ణ పురస్కారం లభించింది.దక్షిణ భారతదేశంలో ఎంపిక చేసిన 12 దేవాలయాల్లో సూర్యాపేటకు చెందిన ఈ ఆలయం చోటు దక్కించుకోవడం విశేషంగా నిలిచింది.దేవాలయ ప్రధాన అర్చకులు రేంటాల సతీష్‌కుమార్ శర్మ ఆలయంలో నిర్వహిస్తున్న విశేష పూజలు,ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలను గుర్తించిన మహాశాస్త సేవా సంఘం ఆయనకు గురు పురస్కారం అందజేసి ఘనంగా సత్కరించింది.ఈ సందర్భంగా పలువురు అర్చకులు మాట్లాడుతూ శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయానికి ప్రతిష్టాత్మక అన్నపూర్ణ పురస్కారం, ప్రధాన అర్చకులు సతీష్‌కుమార్ శర్మకు గురు పురస్కారం లభించడం సూర్యాపేటకు గర్వకారణమని అన్నారు. ఆలయ ఆధ్యాత్మిక సేవలకు లభించిన గుర్తింపుగా ఈ పురస్కారాలను అభివర్ణించారు.అనంతరం సతీష్‌కుమార్ శర్మను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గణేష్ రామలింగయ్య, అనంతుల సూర్యనారాయణ, అనంతుల గణేష్, దుర్గాప్రసాద్, శ్రీనివాస్, యుగేందర్, శివ, వాసుదేవరావు, తేడ్ల ప్రభాకర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.




# పీఏసీఎస్ కమిటీలో మాదిగలకు చోటివ్వరా?

## - ఇది సామాజిక వివక్షకు నిదర్శనం

## - ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు పోతగళ్ల శ్రీనివాస్ మాదిగ

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి):**



భూదాన్ పోచంపల్లి పీఏసీఎస్ నూతన కమిటీలో ఒక్క మాదిగకు కూడా ప్రాతినిధ్యం కల్పించక పోవడంపై ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు పోతగళ్ల శ్రీనివాస్ మాదిగ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిటీ కూర్పులో సామాజిక న్యాయాన్ని విస్మరించి మాదిగలను పూర్తిగా పక్కన పెట్టడం సామాజిక వివక్షకు నిదర్శనమని ఆయన మండిపడ్డారు.మాదిగల ఓట్లు కావాలి.. వారి శ్రమ కావాలి.. కానీ పదవుల్లో మాత్రం ప్రాతినిధ్యం వద్దా? అని ఆయన ప్రశ్నించారు. అన్ని సామాజిక వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, మాదిగలకు ఒక్క అవకాశం కూడా ఇవ్వకపోవడానికి కారణమేంటో పాలకులు, సంబంధిత బాధ్యులు ప్రజలకు స్పష్టంగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పీఏసీఎస్ వంటి కీలకమైన సహకార సంస్థల కమిటీల్లో అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మాదిగలను రాజకీయంగా, సామాజికంగా అణగదొక్కే ప్రయత్నాలను సహించేది లేదని హెచ్చరించారు.మాదిగలకు న్యాయం జరిగే వరకు ఎమ్మార్పీఎస్ పోరాటం ఆగదని, అవసరమైతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని శ్రీనివాస్ మాదిగ హెచ్చరించారు.

# సవాలు విసిరినా రాని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

## - మాట నిరూపించుకున్న చైర్మన్ కోడి శ్రీనివాసులు...

**చండూరు, ఆగస్టు, 22(ప్రజా జ్యోతి):**

మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిపై చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు విసిరిన ప్రమాణాల సవాలు స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. బీఆర్ఎస్ ధర్నా కార్యక్రమంలో మున్సిపాలిటీలో అవినీతి జరిగిందని, కౌన్సిలర్లు, చైర్మన్ లంచాలు తీసుకున్నారని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేసిన ఆరోపణలను కౌంటర్ చేస్తూ చైర్మన్ కోడి శ్రీనివాసులు శనివారం ఉదయం 9:00 గంటలకు చండూరు శిర్దపల్లి రోడ్డులోని శ్రీ అంజనేయ స్వామి ఆలయంలో ప్రమాణానికి రావాలని సవాలు విసిరిన సంగతి తెలిసిందే.అయితే, మున్సిపల్ చైర్మన్ సవాలు చేసిన సమయానికి ఆలయం వద్దకు కోడి శ్రీనివాసులుతో పాటు పాలకవర్గం, వర్తకులు, వ్యాపారస్తులు చేరుకుని ప్రమాణానికి సిద్ధమవ్వగా, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాత్రం హాజరుకాకపోవడం గమనార్హం.ఈ సందర్భంగా మాట్లాడిన స్థానిక నాయకులు, తమపై చేసిన అవినీతి ఆరోపణలు నిరూపించేందుకు లేదా స్వామివారి ముందర ప్రమాణం చేసేందుకు కూసుకుంట్ల వెనుకాడారని విమర్శించారు.నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి రాకపోవడం ద్వారా ఆయన చేసిన వ్యాఖ్యల్లో నిజం లేదని తేలిపోయిందని, ప్రజలు ఆయన మాటలను ఇకపై నమ్మరని వ్యాఖ్యానించారు. ఆధారాలు లేని ఆరోపణలు చేసిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వెంటనే మునుగోడు నియోజకవర్గ ప్రజలకు, మున్సిపల్ పాలకవర్గానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ




కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బూతరాజు దశరథ, కౌన్సిలర్లు కలిమికొండ పారిజాత జనార్ధన్, బుషిపాక వాసు, కోడి సుష్మ వెంకన్న,కటకం రమేష్,కో ఆప్షన్ సభ్యులు ఖలీల్, కల్లెట్ల మారయ్య చంద్రకళ, షరీఫ్, మొగుదాల వెంకన్న, మున్సిపల్ టౌన్ ప్రెసిడెంట్ ఐతరాజు మల్లేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దోటి వెంకటేష్ యాదవ్, మున్సిపాలిటీ యూత్ ప్రెసిడెంట్ కన్నబోయిన నాగరాజు, భీమనపల్లి శేఖర్, కారింగు రామ్మూర్తి, మండల మహిళా అధ్యక్షురాలు పందిరి రాధా, గంట యాదయ్య, చిట్టిపోలు మహేష్, బొమ్మ కంటి ఆంజనేయులు, ఏకాలపు ఆంజనేయులు, కోయగూర చక్రి, నల్ల కృష్ణయ్య, జూలూరు వెంకటేశం, పున్న సైదులు, స్థానిక వైన్ షాప్ యజమానులు, పండ్లబండి వ్యాపారస్తులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం..!

## - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ - యాద్గార్ పల్లి స్కూల్లో ఆర్ ఓ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే





**మిర్యాలగూడ, ఆగస్టు 22,( ప్రజాజ్యోతి ):**

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి,బలోపేతానికి దాతల సహకారం అభినందనీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి (ఆర్వో)ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు. పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛమైన సురక్షితమైన తాగు నీటిని అందించే ఉద్దేశంతో గ్రామానికి చెందిన గార్లపాటి శేఖర్ రెడ్డి,తమ వారైన గార్లపాటి రాఘవరెడ్డి, గార్లపాటి కరుణాకర్ రెడ్డి, కంచర్ల లక్ష్మి ల జ్ఞాపకార్థం పాఠశాలకు ఆర్వో ప్లాంటును, విద్యార్థులకు బాటిళ్లను బహూకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ తమ ఊరి పాఠశాల అభివృద్ధి చెందాలన్న సదుద్దేశంతో, విద్యార్థుల ఆరోగ్యం కోసం స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు ముందుకు రావడం ఆదర్శప్రాయం అన్నారు.ఇదే స్ఫూర్తితో స్వచ్ఛంద సంస్థలు, సామాజిక సేవకులు ముందుకు వచ్చి ప్రభుత్వం అందించే పథకాలతో



పాటు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి కోసం స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. అనంతరం దాతలను ఘనంగా సన్మానించారు.పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలపై విద్యార్థు లను అడిగి తెలుసు కున్నారు.వారితో పాటు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లావూరి బాలు, అధ్యాపక బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పరిశ్రమలో పేలుడుతో ఉలిక్కిపడ్డ

# దోతిగూడెం- అంతమ్మగూడెం..

## - ఇద్దరు కార్మికులు మృతి, పలువురు పరిస్థితి విషమం

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి):**

మండలంలోని దోతిగూడెం సమీపంలోని హెజోల ఫార్మా పరిశ్రమలో రియాక్టర్ పేలుడు ఘటనపై శనివారం తీవ్ర ఆందోళన నెలకొంది. ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడిన నేపథ్యంలో గ్రామస్థులు, బీజేపీ, సీఐటీయూ ఆధ్వర్యంలో పరిశ్రమ ఎదుట ధర్నాలు నిర్వహించారు. పరిశ్రమను వెంటనే మూసివేయాలని, బాధిత కుటుంబాలకు భారీగా నష్టపరిహారం











చెల్లించాలని డిమాండ్ చేశారు. ధర్నా సందర్భంగా పరిశ్రమలోకి వెళ్లేందుకు ఆందోళనకారులు ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగి కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, కల్లూరి మల్లేశం మాట్లాడుతూ కార్మికుల భద్రతను పట్టించుకోకుండా పరిశ్రమ నిర్వహించడం దారుణమన్నారు. మృతుల కుటుంబాలకు రూ.5 కోట్ల పరిహారం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, క్షతగాత్రులకు ఉచిత వైద్యం, రూ.కోటి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరువై అశోక్ గౌడ్ మాట్లాడుతూ గతంలోనూ పరిశ్రమలో ప్రమాదాలు జరిగినా యాజమాన్యం తగిన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. పేద కార్మికుల ప్రాణాలను లెక్కచేయని పరిశ్రమను వెంటనే మూసివేయాలని డిమాండ్ చేశారు.కంపెనీకి జిల్లా జాయింట్ కలెక్టర్ భాస్కర్‌రావు, డీఎస్పీ మధుసూదన్‌రెడ్డి విచ్చేసి సంఘటన స్థలాని పరిశీలించారు. మరోవైపు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి గాంధీ ఆసుపత్రిలో మృతుల కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు. యశోద, సన్‌రైజ్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేయాలని సూచించారు.పరిశ్రమను మూసివేసే వరకు తమ ఆందోళన కొనసాగిస్తామని దోతిగూడెం, అంతమ్మగూడెం గ్రామస్థులు స్పష్టం చేశారు.

---

# డిప్యూటీ సీఎం చేతుల మీదుగా రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న... ఫోటో జర్నలిస్ట్ ముచ్చర్ల శ్రీనివాస్ గౌడ్.



**నల్గొండ ఆగస్టు 22,(ప్రజా జ్యోతి ):**

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని శనివారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఐఏఎస్ ఆఫీసర్స్ క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ది హాన్స్ ఇండియా ఫోటో జర్నలిస్ట్ ముచ్చర్ల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్రస్థాయి అవార్డును అందుకున్నారు. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇండియా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, జాతీయస్థాయి మీడియా ఎడిటర్ల చేతుల మీదుగా శ్రీనివాస్ గౌడ్ అవార్డును స్వీకరించారు.

# చిన్నారుల రక్షణ.. అందరి బాధ్యత

## - బాలల హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి - జిల్లా జడ్జి పి.లక్ష్మీ శారద









**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 22(ప్రజాజ్యోతి):**

చిన్నారులకు సురక్షితమైన,స్వేచ్ఛాయుతమైన వాతావరణాన్ని కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి,జిల్లా న్యాయసేవా ప్రాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) చైర్‌పర్సన్ పి.లక్ష్మీ శారద అన్నారు.బాలల హక్కులు,వారి రక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.శనివారం సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సముదాయం సమావేశ మందిరంలో డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన ఉపాధ్యాయులకు జిల్లా బాలల పరిరక్షణ అధికారులుగా నిర్వహించిన ఒకరోజు అవగాహన సదస్సును జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,జిల్లా ఎస్పీ కె.నరసింహతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో బాల్యం అత్యంత కీలకమైన దశ అని పేర్కొన్నారు.పిల్లలకు కేవలం తిండి,నిద్ర,చదువు మాత్రమే కాకుండా మానసిక, భావోద్వేగ ఎదుగుదలకు అవసరమైన ప్రేమ,సంరక్షణ,సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.రాజ్యాంగం కల్పించిన విద్య, ఆరోగ్యం, రక్షణ హక్కులు ప్రతి బాలుడికి అందేలా చూడాలని సూచించారు.బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని కోరారు.చిన్న వయసులో ఆడపిల్లలకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు.అదే సమయంలో మగపిల్లలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వారి సమస్యలను తెలుసుకుని తగిన మార్గదర్శకత్వం అందించాలని అన్నారు.

### పాఠశాలల్లో నమ్మకమైన వాతావరణం ఉండాలి

పాఠశాలల్లో విద్యార్థులు తమ సమస్యలను ఎలాంటి భయం లేకుండా ఉపాధ్యాయులతో పంచుకునేలా నమ్మకమైన వాతావరణాన్ని కల్పించాలని జడ్జి సూచించారు.సమాజంలో ఉన్న దురాచారాలు,వేధింపుల నుంచి పిల్లలను కాపాడటంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని తెలిపారు.

### పిల్లలపై సోషల్ మీడియా ప్రభావం ఎక్కువ

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ పాఠశాలలు వసతి గృహాల్లో పిల్లల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థుల ఆలోచనా విధానం రూపుదిద్దుకునే దశ కావడంతో సోషల్ మీడియా,ఇంటర్నెట్ ప్రభావాన్ని ఉపాధ్యాయులు నిశితంగా గమనించాలని సూచించారు.తరగతి గదుల్లో హింస,వేధింపులు వంటి సమస్యలను గుర్తించి బాధిత విద్యార్థులకు అవసరమైన కౌన్సెలింగ్ అందించాలని అన్నారు.పాఠశాల ప్రార్థనా సమయాల్లో విద్యార్థులకు మాట్లాడే అవకాశం కల్పించడం, వివిధ బాధ్యతలు అప్పగించడం ద్వారా వారిలో నాయకత్వ లక్షణాలు,ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించవచ్చని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, గురుకులాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం ఎంపిక చేసిన ఉపాధ్యాయులను చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లుగా గుర్తిస్తూ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

### డ్రగ్స్ కల్చర్‌కు దూరంగా ఉండాలి

జిల్లా ఎస్పీ కె. నరసింహ మాట్లాడుతూ మహిళలు,చిన్నారుల రక్షణ కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ భరోసా,పోలీస్ అక్కషీ టీమ్స్ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.చిన్నారులు ఎలాంటి వ్యసనాలకు,డ్రగ్స్‌కు గురికాకుండా జాగ్రత్తలు తీసుకుంటేనే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి, డీఎల్ఎస్ఏ సెక్రటరీ ఫార్హీన్ కౌసర్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి మమత, జువైనల్ జస్టిస్ బోర్డు ప్రిన్సిపల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ అపూర్వ రవళి, జిల్లా అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి రవికుమార్, సైకియాట్రిస్ట్ డాక్టర్ ఎం. స్రవంతి, డీడబ్ల్యూఓ నరసింహారావు, మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పీడిఎస్ బియ్యం పట్టివేత..

## - ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు.. - ఎస్సై నాగరాజు..

**నూతనకల్, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):**



ప్రభుత్వం సరఫరా చేస్తున్న పిడిఎస్ బియ్యం ను మండల పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా కొనుగోలు చేసి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులపై శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన పిడిఎస్ బియ్యం డీలర్ కృష్ణారెడ్డి వద్ద నుండి సుమారు 25 క్వింటాళ్ల పిడిఎఫ్ బియ్యాన్ని కిలో కు 15 రూపాయల చొప్పున కొనుగోలు చేసి ఆ బియ్యాన్ని అశోక్ లేలాండ్ మినీ గూడ్స్ (నెంబర్ ఎస్ 07-యూజె 0634) వాహనంలో ఆత్మకూర్ (ఎస్) మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన చలమల వీరస్వామి అతని కుమారుడు చలమల లెనిన్ లు మామిండ్ల మడవ గ్రామ శివారులోని కోళ్ల ఫారానికి తరలిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు మిర్యాల గ్రామ శివారులో వాహనాన్ని తనిఖీ చేసి పట్టుకున్నట్లు వారు తెలిపారు.వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 25 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం, విక్రయించడం,తరలించడం వంటి చర్యలకు పాల్పడితే అట్టి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.



# విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

## - ఏఎస్ఐ జగన్మోహన్

**గరిడేపల్లి,ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):**



విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి,చదువుపై దృష్టి సారించి ఉన్నత పౌరులుగా ఎదగాలని గరిడేపల్లి ఏఎస్ఐ జగన్మోహన్ సూచించారు.జిల్లా ఎస్పీ నర్సింహ ఆదేశాల మేరకు గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పోలీస్ కళాబృందం ఆధ్వర్యం లో డ్రగ్స్, సైబర్ నేరాలు,రోడ్డు భద్రతపై కళా ప్రదర్శనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సూచించారు.మైనర్లు ద్విచక్ర వాహనాలు నడపవద్దని,తల్లిదండ్రులు వారికి వాహనాలు ఇవ్వవద్దని కోరారు.హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని,నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చత్రునాయక్,పోలీస్ సిబ్బంది నగేష్, వెంకట్,కళాజాత బృందం, ఉపాధ్యాయు లు,విద్యార్థులు పాల్గొన్నారు.

# గోరంట్లలో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

## - కేక్ కట్ చేసి అభిమానుల సంబరాలు..

### భారీగా అన్నదానం

**నూతనకల్.. ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):**
మద్దిరాల మండలం గోరంట్ల గ్రామంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగాయి.





గోరంట్ల గ్రామ మెగాస్టార్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో చిరంజీవి అభిమానులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమాన సంఘం నాయకులు భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిరంజీవి సుదీర్ఘ కాలం పాటు ఆరోగ్యం, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదానంలో గ్రామస్తులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. ఈ కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి అభిమానులు పులుసు శ్రీను, తాళ్లపెల్లి సుభాష్ చంద్ర బోస్, కొలిపాక బిక్షం, జటంగి బుచ్చాలు, డాక్టర్ వెంకన్న, దేవుని మల్లయ్య, రాదారపు సది, బానోతు నాగరాజు నాయక్, బానోతు స్వరుణ్ రాజ్, బదావత్ రాజు, బానోత్ నాగులు, గుగులోత్ రమేష్‌లతో పాటు గ్రామస్తులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హంఖ్య తండాకు దారి చూపిన సర్పంచ్ రాజు నాయక్

**కొండమల్లేపల్లి, ఆగస్టు 22.(ప్రజా జ్యోతి):**
కేశ్యతండా గ్రామపంచాయతీ పరిధిలోని హంఖ్య తండాకు వెళ్లే ప్రజలు సంవత్సరాలుగా సాగర్‌హైదరాబాద్ జాతీయ రహదారి నుంచి సరైన దారి సూచిక బోర్డు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను హంఖ్య తండా వార్డు సభ్యుడు వినోద్ గారు కేశ్యతండా గ్రామపంచాయతీ సర్పంచ్ రామావత్ రాజు నాయక్ దృష్టికి తీసుకురాగా, ఆయన వెంటనే స్పందించి ప్రజల సమస్యను పరిష్కరించేందుకు చొరవ తీసుకున్నారు. సర్పంచ్ రాజు నాయక్ ఆదేశాల మేరకు హంఖ్య తండాకు వెళ్లే మార్గంలో దారి సూచిక బోర్డులను వెంటనే ఏర్పాటు చేయడం జరిగింది. సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో హంఖ్య తండా ప్రజలు సర్పంచ్ రాజు నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తూ, అభివృద్ధిప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న సర్పంచ్ రామావత్ రాజు నాయక్ సేవలను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ సరస్వతి గారు, ఉపసర్పంచ్ పద్మ బీమ్లా నాయక్, వార్డు సభ్యులు జగన్ నాయక్, విజయ గారు, సంధ్య గారు, దేవు, బాన్య నాయక్, రంగా, లకపతి తదితరులు పాల్గొన్నారు.



# సవాలు విసిరినా రాని కూసుకుంట్ల

## - చండూరులో తీవ్ర చర్చనీయాంశమైన మాజీ ఎమ్మెల్యే గైర్హాజరు

## - మాట నిరూపించుకున్న మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

**చండూరు ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)**
మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిపై చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు విసిరిన ప్రమాణాల సవాలు స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. బీఆర్ఎస్ ధర్నా కార్యక్రమంలో మున్సిపాలిటీలో అవినీతి జరిగిందని, కౌన్సిలర్లు, చైర్మన్ లంచాలు తీసుకున్నారని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేసిన ఆరోపణలను కౌంటర్ చేస్తూ చైర్మన్ కోడి శ్రీనివాసులు శనివారం ఉదయం 9:00 గంటలకు చండూరు శిర్దపల్లి రోడ్డులోని శ్రీ అంజనేయ స్వామి ఆలయంలో ప్రమాణానికి రావాలని సవాలు విసిరిన సంగతి తెలిసిందే. అయితే, మున్సిపల్ చైర్మన్ సవాలు చేసిన సమయానికి ఆలయం వద్దకు కోడి శ్రీనివాసులుతో పాటు పాలకవర్గం, వర్తకులు, వ్యాపారస్తులు చేరుకుని ప్రమాణానికి సిద్ధమవ్వగా, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాత్రం హాజరుకాకపోవడం గమనార్హం. ఈ సందర్భంగా మాట్లాడిన స్థానిక నాయకులు, తమపై చేసిన అవినీతి ఆరోపణలు నిరూపించేందుకు లేదా స్వామివారి ముందర ప్రమాణం చేసేందుకు కూసుకుంట్ల వెనుకాడారని విమర్శించారు. నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి రాకపోవడం ద్వారా ఆయన చేసిన వ్యాఖ్యల్లో నిజం లేదని తేలిపోయిందని, ప్రజలు ఆయన మాటలను ఇకపై నమ్మరని వ్యాఖ్యానించారు. ఆధారాలు లేని ఆరోపణలు చేసిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వెంటనే మునుగోడు నియోజకవర్గ ప్రజలకు, మున్సిపల్ పాలకవర్గానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బూతరాజు దశరథ, కౌన్సిలర్లు కలిమికొండ పారిజాత జనార్ధన్, బుషిపాక వాసు, కోడి సుష్మ వెంకన్న,కటకం రమేష్,కో ఆప్షన్ సభ్యులు ఖలీల్, కల్లెట్ల మారయ్య చంద్రకళ, షరీఫ్, మొగుదాల వెంకన్న, మున్సిపల్ టౌన్ ప్రెసిడెంట్ ఐతరాజు మల్లేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దోటి వెంకటేష్ యాదవ్, మున్సిపాలిటీ యూత్ ప్రెసిడెంట్ కన్నబోయిన నాగరాజు, భీమనపల్లి శేఖర్, కారింగు రామ్మూర్తి, మండల మహిళా అధ్యక్షురాలు పందిరి రాధా, గంట యాదయ్య, చిట్టిపోలు మహేష్, బొమ్మ కంటి అంజనేయులు, ఏకాలపు అంజనేయులు, కోయగూర చక్రి, నల్ల కృష్ణయ్య, జూలూరు వెంకటేశం, పున్న సైదులు, స్థానిక వైన్ షాప్ యజమానులు, పండ్లబండి వ్యాపారస్తులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# మృతుని కుటుంబానికి పరామర్శ..

**నూతనకల్, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):**
మండల కేంద్రానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ ఇమ్మారెడ్డి లింగారెడ్డి తండ్రి ఇమ్మారెడ్డి ముత్తారెడ్డి శనివారం మృతిచెందగా వారి పార్థివదేహానికి స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాపా రవికుమార్,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మొగుళ్ల వెంకన్న గౌడ్,వార్డు సభ్యులు దానబోయిన గోవర్ధన్,ఉప్పుల వీరు యాదవ్, సంగినేని సురేందర్, నాయకులు దేవి రెడ్డి వెంకట్ రెడ్డి,ఇమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మూరగుండ్ల సైదులు,బద్దం లింగారెడ్డి,వీరమల్ల యాదగిరి, బత్తిని లింగయ్య,పేరం రమేష్, నకిరేకంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

